

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025







## ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

* ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించండి
* ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి
* గుండాలకోన దుర్ఘటన నేపథ్యంలో ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష



శతఘ్ని న్యూస్: మహా శివరాత్రి రానున్న క్రమంలో అటవీ ప్రాంతంలో ఉన్న గుండాలకోన శివాలయానికి వెళ్ళిన ముగ్గురు భక్తులు ఏనుగుల తొక్కిసలాటలో దుర్మరణం పాలవడం బాధాకరమని, ఇటువంటి దుర్ఘటనలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళేవారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కోడూరు అటవీ రేంజిలోని గుండాల కోన దగ్గర ఏనుగులు తొక్కేయడంతో ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారి కుటుంబాలకు తీవ్ర సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు అటవీ, వన్యప్రాణి సంరక్షణ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఏనుగులు సంచరించే ప్రాంతాలలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రక్షణ కల్పించాలన్నారు. కర్ణాటకలో ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారనీ, అదే విధంగా ఇతర సాంకేతిక పరిజ్ఞానాలను, విధానాలను పరిశీలించి అమలు చేయాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు ఉన్న ప్రాంతాలలో రైల్వే లైన్ బారికేడింగ్ చేయాలన్నారు. ఏనుగుల కదలికను ట్రాక్ చేయడానికి రేడియో కాలరింగ్, ఇతర అధునాతన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక నివాసితులతోపాటు, అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళే యాత్రికులకు ఏనుగుల ప్రవర్తన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత చర్యల గురించి అవగాహన కల్పించేదుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మానవుల భద్రత–వన్యప్రాణుల సంరక్షణ.. రెండు అంశాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను పునరావృతం కాకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొని నివేదిక ఇవ్వాలని అటవీ, వన్యప్రాణి సంరక్షణ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీ చిరంజీవి చౌదరి, ఉన్నతాధికారులు శ్రీ ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ బి.ఎన్.ఎన్.మూర్తి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ చామకూరి శ్రీధర్, ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు, డిఎఫ్ఓ శ్రీ జగన్నాథ్ సింగ్ హాజరయ్యారు

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 26 ఫిబ్రవరి 2025




# గవర్నర్ సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడటానికి కూడా వైసీపీ భయపడేది



* గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నిన్న అసెంబ్లీ ఘటనతో మరోసారి గుర్తుకొచ్చింది
* బూతులు, దాడులు, దౌర్జన్యాలకు వైసీపీ పర్యాయపదంగా మారింది
* ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నాం
* విశాఖ ఉక్కు పరిరక్షణ కన్నా... పంపకాలకే వైసీపీ ప్రాధాన్యమిచ్చింది
* విశాఖ ఉక్కు పరిశ్రమను వైసీపీ గాలికి వదిలేస్తే... మేము రక్షించుకున్నాం
* రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రధాని శ్రీ మోదీ నేతృత్వంలోని కేంద్రం అందిస్తున్న మద్దతు ఎనలేనిది
* గత అటవీ మంత్రి అడవుల రక్షణ కంటే భక్షణకే ప్రాధాన్యమిచ్చారు
* అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: దేవాలయం లాంటి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ప్రతులు చింపి అసెంబ్లీలో నానా యాగి చేసిన వైసీపీ నాయకులు– గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉండి ఉంటే కనీసం ఆయన వంక చూడడానికి కూడా భయపడేవారని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. బూతులకు, దాడులకు, దౌర్జన్యాలకు వైసీపీ పర్యాయపదంగా మారిందని చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “నిన్న శాసనసభలో గవర్నర్ గారి ప్రసంగం సమయంలో వైసీపీ నేతల విధ్వంసం చూస్తే.. వివేకానందరెడ్డి గారి హత్య గుర్తొచ్చింది. నిన్న సభలో గొడవ జరుగుతుంటే.. వైకాపా విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జిపై లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్టు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. వైసీపీ అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఇది మారాలి అని ప్రజలకు చెబితే.. మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారు. అయినా ఇప్పటికీ వైసీపీ వాళ్ళ బుద్ధి మాత్రం మారలేదు.

* గవర్నర్ అంటే అంత అగౌరవమా?

గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా శ్రీ చంద్రబాబునాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది. ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు .. గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిబంధనలు మాకు పట్టవనేలా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, గొడవలు భరించలేకే ప్రజలు మా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతనిచ్చారు. పరిపాలనలో సమూల మార్పులు తెస్తున్నాం. ప్రభుత్వానికి తన ప్రసంగం ద్వారా దిశా నిర్దేశం చేసిన గవర్నర్ గారికి ధన్యవాదాలు. గత వైసీపీ పాలనలో ఎన్ని ఇబ్బందులుపెట్టినా బలంగా నిలబడగలిగామంటే ప్రజలకు మంచి చేయాలన్న బలమైన ఆకాంక్షే కారణం. 2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందిరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రార్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను.

* విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీది నాటకం

గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు దృష్టి పెట్టకపోగా– విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్లాట్లుగా చేసి అమ్మేసేందుకు పన్నాగం పన్నింది. గత ప్రభుత్వంలో కేంద్రానికి అన్ని బిల్లుల్లోనూ మద్దతు ఇచ్చిన వైసీపీ నాయకులు కనీసం విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడే ప్రయత్నం కూడా చేయలేదు. అడగలేదు. 32 మంది బలిదానాలతో వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంటు పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని కేంద్రం భావిస్తే – వైసీపీ అప్పట్లో మద్దతు తెలిపింది. అఖిలపక్షం వేయమని మేము కోరితే మా మాటను ఖాతరు చేయలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను, నాయకులను మోసం చేసేలా వైసీపీ నాయకులు కుటిల యత్నాలు చేశారు. మేమంతా ఆంధ్రులం అనే భావన రాష్ట్రంలో ఒక్క స్టీల్ ప్లాంట్ విషయంలోనే బలంగా వినిపిస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దు అని ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారీ కేంద్ర నాయకులను కోరాము. ఉక్కు కర్మాగారాన్ని మిగిలిన పరిశ్రమల్లా చూడొద్దని, దీన్ని ఆంధ్రులందరి ఆత్మ గౌరవ సమస్యగా, భావోద్వేగ విషయంగా చూడాలని పలుమార్లు తెలిపాము. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని బలంగా చెప్పాం. 2024లో కూటమి ప్రభుత్వం విజయం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, నేను పలుమార్లు కేంద్ర పెద్దల దృష్టికి ప్రైవేటీకరణ వద్దని, ప్లాంటుని కాపాడాలని కోరడంతోనే కేంద్రం సానుకూలంగా స్పందించింది. ప్లాంటుకు సంబంధించి కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని పొందగలిగాము. వైసీపీ ప్లాంటు సమస్యను గాలికి వదిలేస్తే మేము గాడిన పెట్టాము. విశాఖ స్టీల్ ప్లాంట్ వాసులకు భరోసా కల్పించగలిగాము.

* అభివృద్ధిలో వడివడిగా ముందుకు వెళ్తున్నాం

గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. దొరికిన చోట దొరికినట్లు రాష్ట్ర అభివృద్ధి ఫలాలను పణంగా పెట్టి అప్పులు చేసింది. రాష్ట్ర ఆర్థిక సుస్థిరత పూర్తిగా నాశనం అయ్యింది. ఇలాంటి కీలకమైన సమయంలో మళ్లీ రాష్ట్ర పురోభివృద్ధి కోసం ఒక ప్రణాళికతో పని చేస్తున్నాం. జవాబుదారీతనంతో ముందుకు వెళ్తున్నాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో పల్లెపండుగ పేరుతో రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 30 వేల పనులు చేపట్టగలిగాము. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో 1800 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 4,300 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేసింది. వైసీపీ హయాంలో ఐదేళ్లలో కేవలం 267 గోకులాలు నిర్మిస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో ఆరు నెలల్లోనే 22,500 గోకులాలు నిర్మించాం. జల్ జీవన్ మిషన్ నిధులను, పనులను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పనికిరాని ప్రాంతాల్లో సైతం పైపు లైన్లు వేసి ఇష్టానుసారం బిల్లులు పెట్టుకున్నారు. ఇప్పుడు జల్ జీవన్ మిషన్ పనులను ఒక విజన్ తో పట్టాలెక్కిస్తున్నాం. మొత్తం పనుల్లో రూ. 54 వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపాం. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నాం. పథకం గడువు తేదీని పెంచడం ఆనందకర విషయం.

* ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు మెండుగా ఉన్నాయి. వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నాం. యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు నైపుణ్య గణన చేస్తామని ఎన్నికల్లో చెప్పినట్టుగా కూటమి ప్రభుత్వం హామీ నెరవేరుస్తోంది. పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరి నియోజకవర్గంలో నైపుణ్య గణన జరగనుంది. పూర్తి పారదర్శకతతో తన మన తేడా లేకుండా కేవలం సమర్థత ఆధారంగా రాష్ట్రంలోని యూనివర్శిటీలకు వీసీలను నియమించడం స్వాగతించదగ్గ పరిణామం. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందించేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం పించన్ల పెంపును ఐదేళ్లు సాగదీస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒకేసారి రూ. వెయ్యి రూపాయిలు పెంచి ఆ హామీ నెరవేర్చాం. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కూడా వేగంగా అమలవుతోంది. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనికి ఓ పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మదపుటేనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులు తెచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వంలో మాట్లాడాం. నిన్న రాత్రి గుండాలకోన అటవీ ప్రాంతంలో జరిగిన ఏనుగుల తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం దురదృష్టకరం. అయితే కొందరు భక్తులు దగ్గర దారులు అనే భావనతో ఏనుగులు సంచరించే ప్రాంతంలోకి వెళ్లడం బాధాకరం. జనసంచారం అధికంగా ఉండే ప్రధాన దారుల్లో భక్తులు వెళ్లాలని కోరుతున్నాను.

* గత అటవీశాఖ మంత్రి 77 ఎకరాల అటవీ భూమి కబ్జా చేశారు

అటవీ శాఖ మంత్రి హోదాలో ప్రజలకు మేలు చేసి ప్రకృతి సంపద అయిన అడవులను కాపాడాలి. గత ప్రభుత్వంలోని అటవీ మంత్రి ఏకంగా 77 ఎకరాల అటవీ భూమి కబ్జా చేసి ఎస్టేట్ కట్టుకోవడం చూశాం. దీనిపై అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు లెక్కలు తేల్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, అమ్మకం విషయంలోనూ సరైన పద్ధతి అవలంభించలేదు. ఇటీవల కర్ణాటక నేను వెళ్లిన సమయంలో అక్కడ అధికారులు ఎర్రచందనం తమ ప్రాంతంలో పట్టుబడినప్పుడు తామే అమ్ముకుని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నట్టు చెప్పారు. దీనిపై అప్పటి ప్రభుత్వం కనీసం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ విషయం కనీసం అప్పటి అటవీ శాఖ మంత్రికి కూడా తెలియదు. కేవలం భూముల కబ్జా గురించి మాత్రమే ఆలోచించే వారికి ఇవి ఎలా గుర్తు ఉంటాయి. గిరిజన ప్రాంతాల్లో డోలీల ద్వారా ఆసుపత్రులకు చేర్చే మార్గాలు రహదారులుగా మారుతున్నాయి. ఏడు దశాబ్దాలుగా రోడ్డు లేని గిరిజన గ్రామాలకు రోడ్లు వస్తున్నాయి. ఇటీవల డోలీ ద్వారా తీసుకువెళ్లే ప్రాంతాల్లో రోడ్డు రావడంతో తొలిసారి అంబులెన్సు ఆ ప్రాంతానికి చేరుకుని ఓ గర్భిణిని కేవలం 8 నిమిషాల్లో ఆసుపత్రికి చేర్చడం ద్వారా ఆమె ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చారు. ఇది కూటమి ప్రభుత్వం గర్వంగా చెప్పుకునే గొప్ప విషయం.

* కేంద్ర ప్రభుత్వానికి.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు

అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం నిర్మాణ నిధులకు అలాగే రాష్ట్ర పురోగతికి అడుగడుగునా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి నిండు మనసుతో కృతజ్ఞతలు చెబుతున్నాను. రాష్ట్రాన్ని గత ఐదేళ్లుగా చీకట్లోకి నెట్టేసిన పాలకుల పాపాల నుంచి బయటకు తీసుకువచ్చి మళ్లీ పురోభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రానికి కొత్త కంపెనీలు, పరిశ్రమలు వస్తున్నాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా వికసిత్ భారత్ లో రాష్ట్రం ముందు వరసలో ఉండాలని ప్రయత్నిస్తున్నాం. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకంలో ఆయన సూచనలు సలహాలతో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలంతా రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తాం.

* ఎవరెన్ని మాటలన్నా మిత్రత్వం మాత్రం పొందికగా ఉంటుంది

సంకీర్ణ ప్రభుత్వంలో చాలా సవాళ్లు ఉంటాయి. రకరకాల మాటలు, అభిప్రాయాలు ఉంటాయి. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులను పార్టీలను ఎవరెవరు ఎన్నిరకాలుగా మాట్లాడినా మేమంతా కలిసి ఒకే కుటుంబంలా ఉంటామని బలంగా చెబుతున్నాం. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతను బలంగా తీసుకున్నాం. ఇంటికి పెద్దలాంటి గవర్నర్ గారినే ఇష్టానుసారం అగౌరవపరిచిన పార్టీలు ఉండకూడదు. ఇబ్బందులు వచ్చినా ప్రజల కోసం బలంగా నిలబడి ఉంటాం. విభిన్న అంశాల పట్ల స్వీయ నియంత్రణతో ప్రభుత్వంలో బలంగా చర్చ జరగాలి అన్న సింగపూర్ మొదటి ప్రధాని లీ క్వాన్ యూ మాటలే మాకు ఆదర్శం. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పార్టీ ముఖం చాటేసిన పరిస్థితిలో ప్రజల కోసం అధికార పక్షమే ప్రతిపక్షం పాత్ర పోషిస్తుంది. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్ర సంక్షేమం ప్రజల మెరుగైన జీవన విధానం కోసమే నా ఆలోచనలు ఉంటాయి. మాకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేసి రాష్ట్రాభివృద్ధిలో మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న గౌరవ గవర్నర్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను” అన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025





# వైసీపీ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు



* ఒంగోలు, తిరుపతి నగరపాలక సంస్థల నుంచి 26 మంది కార్పొరేటర్లు ...
* బాలినేని ప్రణీత్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకుల చేరిక
* సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: మాజీ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు శ్రీ బాలినేని ప్రణీత్ రెడ్డితో సహా ఒంగోలు, తిరుపతి నగరపాలక సంస్థలకు చెందిన 26 మంది వైసీపీ కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేరారు. మంగళవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కండువాలు కప్పి వీరందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

* ఒంగోలు నుంచి పార్టీలో చేరినవారు

ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నేతలు, కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఒంగోలు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ శ్రీ వెలనాటి మాధవరావు, డి.ఎల్.డి.ఎ. ఛైర్మన్ శ్రీమతి కోసూరి రాధ, 3వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గండు ధనలక్ష్మి, 5వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి యెందేటి పద్మావతి, 6వ వార్డు కార్పొరేటర్ శ్రీ చల్లా తిరుమలరావు, 9వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి వెన్నపూస సుభాషిణి, 19వ వార్డు కార్పొరేటర్ శ్రీ ఈదర వెంకట సురేష్ బాబు, 21వ వార్డు కార్పొరేటర్ శ్రీ యనమల నాగరాజు, 22వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కరంశెట్టి పుష్పలత, 23వ వార్డు కార్పొరేటర్ శ్రీ షేక్ ఇంతియాజ్, 27వ వార్డు కార్పొరేటర్ శ్రీ జడ వెంకటేష్, 28వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి నీలంరాజు సరోజ, 29వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి షేక్ ఫాతిమా బీ, 30వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కాశీమహంతి చంద్రకళ, 31వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి తన్నీరు నాగజ్యోతి, 32వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి తాడి కృష్ణలత, 36వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి దాకా సుజాత, 39వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, 42వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి నూకతోటి మస్తానమ్మ, 44వ వార్డు కార్పొరేటర్ శ్రీ గోపిరెడ్డి గోపాలరెడ్డి, 1వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కోటపుడి సామ్రాజ్యం భర్త శ్రీ ప్రభాకర రావు, కో ఆప్షన్ మెంబర్లు శ్రీ వర్దు శేషయ్య, శ్రీ షౌకత్ అలీ, శ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పలువురు వైసీపీ నేతలు మాజీ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.

* తిరుపతి నుంచి పార్టీలో చేరినవారు

తిరుపతి నగర పాలక సంస్థకు చెందిన 12వ వార్డు కార్పొరేటర్ శ్రీ ఎస్.కె. బాబు, 28వ వార్డు కార్పొరేటర్ శ్రీ పొన్నాల చంద్ర, 32వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి టి.శైలజ, 33వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి దూది కుమారి, 36వ వార్డు కార్పొరేటర్ శ్రీ కుడితి సుబ్రహ్మణ్యం, 43వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి రాధా యాదవ్, 9వ డివిజన్ నుంచి శ్రీ ఆదం సుధాకర రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు శ్రీ అనిల్ రాయల్, శ్రీ వెంకటేష్, వైసీపీ నాయకులు శ్రీ బాలిశెట్టి కిషోర్, శ్రీ టి. వేణుగోపాల్, శ్రీ సునీల్ చక్రవర్తి, పీలేరు నియోజకవర్గం నుంచి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్రీ కె. భాస్కరనాయుడు తదితరులు తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్, ఏపీ టిడ్కో ఛైర్మన్ శ్రీ వేములపాటి అజయ కుమార్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ ప్రకాశం, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి, కార్యదర్శి శ్రీ మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాకు శ్రీ దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి



★ పవన్ కళ్యాణ్ కు వి.హనుమంతరావు వినతి

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో మాజీ ఎంపీ శ్రీ వి.హనుమంతరావు గారు సమావేశమయ్యారు. ఈ రోజు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి విలువైన సేవలు చేసిన దామోదరం సంజీవయ్య గారి పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక ఫించన్లు రావడంలో, కార్మికులకు పలు ప్రయోజనాలు కల్పించడంలో శ్రీ దామోదరం సంజీవయ్య గారి పాత్ర ఎంతో ఉందని తెలుపుతూ ఆయన పేరుతో స్మారక భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ హనుమంతరావు గారిని సత్కరించి జ్ఞాపికను అందించారు.

## ఏనుగుల తొక్కిసలాటలో భక్తుల మృతిపై శ్రీ పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి



★ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
★ మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.5 లక్షలు చొప్పున సాయానికి ఆదేశం

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా గుండాలకోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఘటన వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను దర్శించుకునే భక్తులకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్ కు దిశానిర్దేశం చేశారు.

## అసెంబ్లీలో వైసీపీ నేతల తీరు దారుణం

శతఘ్ని న్యూస్: శాసనసభలో గవర్నర్ ప్రసంగ ధన్యవాద తీర్మానం అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద నెల్లిమర్ల శాసన సభ్యురాలు శ్రీమతి లోకం మాధవి మీడియాతో మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పూర్తి స్థాయిలో అమలు చేసేలా ముందుకు వెళ్తుంది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తమ ప్రసంగంలో ఆ భరోసా ఇచ్చారు. ఏప్రిల్, మే నెలల్లో మత్స్యకార భరోసా, తల్లికి వందనం పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా అమలు చేస్తుంది. అసెంబ్లీలో వైసీపీ నేతల తీరు దారుణంగా ఉంది. జగన్మోహన్ రెడ్డి తాచెడ్డ కోతి వనమల్లా చెరిచిందన్న చందంగా ప్రవర్తిస్తున్నారు. తన ప్రతిపక్ష హోదా కోసం మిగిలిన 10 మంది శాసన సభ్యులకు సైతం తమ నియోజకవర్గ సమస్యలు చెప్పుకొనే అవకాశం లేకుండా చేస్తున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత అజెండాలతో పని చేయడం మంచిది కాదు. వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కదని జగన్ కి కూడా తెలుసు. ఉద్దేశపూర్వకంగానే అల్లరి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో 23 స్థానాలున్న టీడీపీకి ఈసారి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేస్తానని చాలా సందర్భాల్లో మాట్లాడారు. ప్రజలు ఎన్నో ఆకాంక్షలతో గెలిపిస్తే పట్టుమని పది నిమిషాలు కూడా సభలో ఉండలేకపోయారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి శాసన సభ్యుడిపై ఉంది. ఆరు నెలల తర్వాత అనర్హత వేటు భయంతో సభకు వచ్చి ఆరు నిమిషాలు కూడా కూర్చోలేకపోయారు. కేంద్రంలో 2014–2019 మధ్య కాంగ్రెస్ పార్టీకి కూడా ప్రతిపక్ష హోదా దక్కలేదు. చివరికి సుప్రీం కోర్టు వరకు వెళ్లినా ప్రతిపక్ష హోదా దక్కలేదు. జగన్ ని నమ్ముకుంటే... మీ నియోజకవర్గాల్లో ప్రజలు తిరగబడతారన్న విషయాన్ని వైసీపీ శాసన సభ్యులు గుర్తుంచుకోవాలి. కీలకమైన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అర్థవంతమైన చర్చ జరగాల్సి ఉంది. వైసీపీ ప్రజా ప్రతినిధులు కూడా శాసనసభకు హాజరుకావాలి. చర్చల్లో పాల్గొనాలి' అన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

బుధవారం, 26 ఫిబ్రవరి 2025










## ఉపాధ్యాయ ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మని గెలిపించండి: గురాన అయ్యలు

శతఘ్ని న్యూస్: విజయనగరం, ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపునకు టీడీపీ, జనసేన క్యాడర్ కృషిచేయాలని జనసేన నేతలు గురాన అయ్యలు, ఆదాడమోహనరావు, పెంటతిరుపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉన్నత సేవలు అందించి, ఉత్తరాంధ్ర సమస్యలు మీద పోరాటాలు చేసిన ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘువర్మకు మద్దతు ఇస్తున్నామన్నారు. పాకలపాటి రఘువర్మ ఒక పర్యాయం శాసనమండలి సభ్యునిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేశారని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రఘువర్మ వంటివారు శాసన మండలిలో ఉంటే విద్యా రంగ సంబంధమైన అంశాలపై మంచి నిర్ణయాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. రఘువర్మకి తెలుగుదేశం, జనసేన మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు రఘువర్మకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిన్నింటి జయకృష్ణ, దంతులూరి రామచంద్రరాజు, ఆదాడ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.






## బొబ్బిలి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన గిరడ అప్పలస్వామి

శతఘ్ని న్యూస్: బొబ్బిలి రాజా కాలేజీ గ్రౌండ్ లో బొబ్బిలి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 లో వైజాగ్ విజయనగరం జట్ల మధ్య జరుగుతున్న ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ని టాస్ వేసి బొబ్బిలి అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ శారదతో కలిసి బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి ప్రారంభించడం జరిగింది. ఇందులో బొబ్బిలి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆర్గనైజర్స్ పప్పుల రమేష్, పాలూరు గణేష్, బొత్స సందీప్, అప్పులు సాయి సురేష్ జనసేన నాయకులు పొట్నూరు జనార్ధన్ రావు గణేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మను గెలిపించండి: డా.రవికుమార్ మిడతాన




శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, అత్యధిక మెజార్టీతో ఆయన్ని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన కోరారు. ఉపాధ్యాయులను కలిసి, రఘువర్మ గెలుపుకు సహారించాలని కోరారు. విద్యారంగ అభివృద్ధికి, ఉపాద్యాయ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న రఘువర్మ గారిని ఉపాద్యాయులంతా కలసి కట్టుగా మరోసారి శాసనమండలికి పంపించాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమమే తన ఏకైక లక్ష్యంగా ముందుకు సాగే రఘువర్మ వంటి నిస్వార్ధపరులు చట్టసభలలో ఉపాద్యాయుల గొంతు అవుతారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికి ఆమోదయోగ్యులై, అందరివాడుగా మన్ననలు పొందిన పాకలపాటి రఘువర్మ గెలుపుకు ఉపాధ్యాయులు అందరు సహాయ, సహాకారాలు అందించాలని కోరారు. జనసేన పక్షాన పాకలపాటి రఘువర్మ ఎన్నికల ప్రచారంలో రవి కుమార్ తో పాటు జనసేన నాయకులు కలిదాసు, రమునాయడు మిడతన పోటిపిరెడ్డీ రమేష్, రయవరపు విజయరం తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి



**ఎమ్మెల్సీ ప్రచారంలో ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ**

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయమే లక్ష్యంగా అందరూ ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం పలు ప్రైవేట్ ఉపాధ్యాయులను, స్థానిక ఉద్యోగులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఓట్లను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన–బిజెపి–నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల నారాయణమూర్తి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య, నల్లగంచురాంబాబు, అడబాల మురళి, చాపల రమేష్, బైనపాలేపు ముఖేష్, గట్టిమ్ నాని, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, అనిల్, అడ్డగర్ల సూరి, మట్టా రామకృష్ణ, శ్రీను, సూరప్ప శ్రీను, సాయి, లక్ష్మణ్ రెడ్డి, కసిరెడ్డి మధులత, కటికిరెడ్డి కళ్యాణి, లక్ష్మీ ప్రసన్న, మధు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కోట్ల రూపాయలకి పక్క రాష్ట్రాలకి తరలించడంలేదు..!



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మంగళవారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డికి నమ్మకంగా పనిచేసిన మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ ఇవిగో కాకాణి చేసిన అనుమతి లేని మైనింగ్ అక్రమాలకు అన్నవాళ్లు అప్పుడు ఎందుకు పట్టుకోలేదు. రెండు రోజుల ముందు సురాయిపాలెం రీచ్లో రెండు ఇసుక లారీలను అదుపులోకి తీసుకున్నామని మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ సాక్షి మీడియా ద్వారా విడుదల చేయడం విడ్డూరంగా ఉంది. ఇసుక లారీలు పట్టుకున్నప్పుడు ఫైన్ వేసుకో, అదుపులోకి తీసుకో తప్పులేదు కానీ గత ఐదేళ్ల వైసిపి పాలనలో కాకాని గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో చిట్టేపల్లి తిప్ప సగానికి మాయం ప్రభగిరిపట్నం తిప్ప మాయం వరదాపురం మైనింగ్ తెల్ల బంగారం కోట్ల రూపాయలు పర్మిషన్ లేకపోయినా, నాటు బాంబులతో బ్లాస్ట్ చేసి తరలింపు జరుగుతుంటే నాయక్ కి కనిపించలేదు. మరుపూరు మొగులూరు మైనింగ్ జరుగుతుంటే నిమ్మకు నీరు పెట్టినట్టు ఉన్న బాలాజీ నాయక్ ఆనాడు కాకాణి గోవర్ధన్ రెడ్డికి తొత్తుగా పనిచేసి కనీసం ఒక 100 కోట్లు దాకా ఈయన కూడా సర్దుకున్నట్టున్నాడు. అందుకే ఆనాడు స్పందన లేకుండా ఉన్నాడేమో. కాకాణి నేడు ఇసుక డిమాండ్ లేకుండా ప్రశాంతంగా ట్రాక్టర్ల ద్వారా తోలుకుంటున్నారు. మీకు తెలుసో లేదో నీలాగా గుట్టలు దోచి కోట్ల రూపాయలకి పక్క రాష్ట్రాలకి తరలించడంలేదు. ఒకరోజు మీడియా సమావేశం పెడతావ్ ఇసుక లో 100 కోట్లు దోచుకున్నాడు సోమిరెడ్డి అని మాట్లాడతావు, ఇంకొక రోజు మీడియా సమావేశం పెడతావు వందల కోట్లు దోచుకునేందుకు వ్యూహం సిద్ధం చేస్తున్నాడని చెప్తావు మరి సిద్ధమైందా లేక దోపిడీ జరిగిందా అనేటువంటి వాస్తవం తెలుసుకోలేక తెలియక మతిభ్రమించి మీడియా సమావేశాలు పెడుతున్నట్టున్నావు. ఏదైనా వాస్తవం ఉంటే తీసుకురా నువ్వు చేసిన అవినీతి అక్రమాలు మైనింగ్ మాఫియాకి పొదలకూరు మండలంలోని అనేక ఆన్నవాళ్లు చూపించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సవినయంగా తెలియజేస్తూ మీడియా సమావేశం పెట్టేముందు పూర్తిస్థాయిలో జరుగుతుందా జరిగిందా అనేటువంటి విషయాన్ని స్పష్టత తెలుసుకో తెలియకపోతే మేము తెలియజేస్తామని అన్నారు.

## శ్రీసర్వమంగళ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం, రవణం వీధి శివాలయం రోడ్ లో ఉన్న శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడి సాయి స్వామి వార్ల ఆలయంలో మహా శివరాత్రి మహోత్సవములు అను వంశిక ధర్మ కర్త, ఆలయ చైర్మన్ మాచిరాజు రవి కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర బహుళ త్రయోదశి 26వ తేదీ బుధవారం త్రయోదశి మహా పర్వదినమున శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు అత్యంత వైభవముగా జరుపబడును. మహోత్సవాల్లో బ్రహ్మ ముహూర్తకాలము లగాయతు (ఉదయం 4 గంటల నుండి) లింగోద్భవ కాలము వరకు (రాత్రి 12 గంటల వరకు) స్వామి వారికి అభిషేకములు, సాయంత్రం 6 గంటల నుండి అఖండ దీపారాధన మహోత్సవం, రాత్రి 7 గంటలకు సత్యసాయి సేవా సమితి అమలాపురం వారిచే భజనా కార్యక్రమం జరుగును. అనాతవరం గ్రామ వాస్తవ్యులు శైవాగమ విశారద బ్రహ్మశ్రీ వెలవలపల్లి సోమేశ్వరశర్మ వారి ఆధ్వర్యంలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు లింగోద్భవ కాలమున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు. ఉదయం గుడివాడ రామారావు (రాంబాబు) చే ప్రసాద వితరణ. ఈ మహాశివరాత్రి మరియు త్రయోదశి మహా పర్వదినమున ఆ పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన అభిషేకములలో పాల్గొను భక్తులు స్వయంగాని, వారి గోత్ర నామములతో గాని, ముందుగా రూ. 100/– చెల్లించి రశీదు పొందినచో బ్రహ్మముహూర్తమున అభిషేకము, ఉదయం అభిషేకము (స్వయంగా) లింగోద్భవ కాములన ఏకాదశ రుద్రాభిషేకములు వారి గోత్ర నామములతో జరిపించబడును. సాయంత్రం దీపారాధన ఉత్సవములో స్వయముగా పాల్గొనవచ్చును. కావున యావన్మంది భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలి అని మాచిరాజు రవికుమార్, ఛైర్మన్ వంశ పారంపర్య ధర్మకర్త మరియు కమిటీ సభ్యులు తెలిపారని ఆలయ పి ఆర్ ఓ గారపాటి పండుబాబు తెలిపారు.

## జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: ఎస్.కోట, జనంలోకి జనసేనలో భాగంగా మంగళవారం జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు రేగపుణ్యగిరి సందర్శించారు. ఈ సందర్భంగా రేగపుణ్యగిరి గిరిజనులతో మాట్లాడి గ్రామమంతా కలియతిరిగి వారి జీవన విధానము ప్రత్యక్షంగా పరిశీలించారు. వారి ప్రధాన జీవనాధారంగా పోడు వ్యవసాయము, మేకల పెంపకము వృత్తిగా జీవిస్తున్నప్పటి, ఐటీడీఏ, జీసీసీ నుండి ఏటువంటి ప్రభుత్వ సహకారము లేదని, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు దరలేక తగిన ఆదాయము లేక కుటుంబ పోషణ భారంగా ఉందని గిరిజనులు జనసేన నాయకుల ముందు తమగోడు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 5 రకాల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని జనసేన ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యములో అధికారులకు, కూటమి నాయకులకు, పవన్ కళ్యాణ్ కు వినతులు సమర్పించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గ్రామసభ నిర్వహించి రేగపుణ్యగిరి గిరిజనులకు 4కోట్లతో తారు రోడ్డు, హౌసింగ్ స్కీములు, పొడుపట్టలు, అంగన్వాడీ సెంటర్ ఏర్పాటుకి అధికారులకు ఆదేశించారు. కూటమి నాయకులు, అధికారులు జనవరి 16 న రోడ్డు శంకుస్థాపన చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని జిల్లా పంచాయతీరాజ్ ఏ.ఈ ఈ రత్నకుమార్ కి జనసేన నేతతో కలిసి గిరిజనులు పిర్యాదు చేయడంతో కాంట్రాక్టర్ ఒక జెసిబితో పనులు మొదలు పెట్టి, పుణ్యగిరి శివాలయం వరకే అరకిలోమీటర్ రోడ్డుకి గ్రౌండ్, జంగిల్ క్లియరెన్స్ పనులు జరగడంతో మిగిలిన 3కిలోమీటర్ల రోడ్డు మార్చినాటికి పూర్తి కాదని, వైద్యం కోసం డోలి కష్టాలు తప్పవని వారు జనసేన నేత వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు గిరిజనులతో మాట్లాడుతూ రేగపుణ్యగిరి సమస్యలు పరిష్కారము అయ్యేవరకు అధికారులపై ఒత్తిడి తెచ్చి, గిరిజనులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు పనులు వేగవంతం చేయమని, కాంట్రాక్టర్లకు ఆదేశించమని ఇంజనీరింగ్ అధికారులకు సన్యాసి నాయుడు విజ్ఞప్తి చేయగా పనులు వేగవంతం చేయమని కాంట్రాక్టర్ కి అదేశాలిస్తామని హామీ ఇచ్చారు.



## మదనపల్లె ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన దారం అనిత



శతఘ్ని న్యూస్: మదనపల్లె ఎమ్మార్వోగా నూతన బాధ్యతలు చేపట్టిన ధనుంజయులుని వారి కార్యాలయంలో మదనపల్లె జనసేన నాయకులు, రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్, రాష్ట్ర నా సేనకు నా వంతు కో–ఆర్డినేటర్ దారం అనిత మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వం హయాంలో పేదల భూములను కాజేసిన భూబకాసురుల నుండి తిరిగి పేదలకు పంపిణీ చేయాలని, అర్హతను బట్టి పేదలకు ఇల్లు కట్టుకోవడానికి స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మార్వోని దారం అనిత కోరారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




బుధవారం, 26 ఫిబ్రవరి 2025

## కాకినాడలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కాకినాడ అపోలో హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా బ్యాలెట్ పేపర్ నందు మొదటివరుసలో వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించిన కాకినాడ సీటీ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ తో పాటు వారి సతీమణి డాక్టర్ శ్రీమతి అనంతలక్ష్మి మరియు జిల్లా కమిటీ ప్రతినిధులు, దిశ కమిటీ సభ్యులు, కాకినాడ సీటీ కమిటీ ప్రతినిధులు, బి.ఎస్.ఎన్.ఎల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వీరమహిళలు, మత్స్యకార వాడబలిజ కమిటీ ప్రతినిధులు, జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు కూటమి అభ్యర్థి విజయం కోసం ప్రచారంలో పాల్గొన్నారు.

## మేధావుల మద్దతుతో ఆలపాటి విజయం నల్లేరు మీద నడకే: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆలపాటి రాజాకు పట్టభద్రులు పట్టాభిషేకం చేయనున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సమస్యల్ని పరిష్కరించటంలో ఘనాపాటి ఆలపాటి అంటూ వ్యాఖ్యానించారు. మంగళవారం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా జనసేన పార్టీ శ్రేణులు పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులతో పాటూ పలువురు విద్యాధికులను కలిసి ఆలపాటి రాజాకి మొదటి ప్రాధాన్యత ఓటుని వేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉండటానికి ఇష్టపడే ఆలపాటి రాజా గొంతుక పెద్దల సభకు అవసరమన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన విజయాన్ని మించి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో విద్యాసంస్థల నేత సందు శివ నాగేశ్వరరావు, జనసేన డివిజన్ అధ్యక్షులు మామిడి రామారావు, దాసరి వెంకటేశ్వరరావు, భూషయ్య, కరీదు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభ కమిటీలలో అమలాపురం నుండి ముగ్గురు నాయకులకు స్థానం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో మార్చ్ 14 వ తేదిన నిర్వహించు సభకు రాష్ట్రవ్యాప్తంగా పది కమిటీలు నియమించారు. మూడు కమిటీల్లో అమలాపురం నియోజకవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పించారు. సీనియర్ జనసేన నాయకులు సుదా చిన్నాను పబ్లిసిటీ అండ్ డెకరేషన్ కమిటీ, మరో సీనియర్ జనసేన నాయకులు ఆర్ డి ఎస్ ప్రసాద్ ను అకామిడేషన్ కమిటీ లోను, డాక్టర్ సెల్ కమిటీ లో కొప్పుల నాగ మానసను నియమించారు.

## గొల్లవిల్లి హైస్కూల్ ను పరిశీలించిన రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్



శతఘ్ని న్యూస్: అమలాపురం, గొల్లవిల్లిలో ఫిబ్రవరి 26 27 28 మరియు మార్చి 1న జరగనున్న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ అరిగెల రంగయ్య మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ కి అత్యధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు, క్రీడాకారులు, అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు. ఈ టోర్నమెంట్ కి ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని ప్రశాంత్ కుమార్ అన్నారు. హైస్కూల్ ప్రాంగణమును అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్, ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ ఏ ఎస్ ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ అసోసియేషన్ సభ్యులు పరిశీలించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మని గెలిపించండి

శతఘ్ని న్యూస్: పాలకొండ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాలకొండ నియోజకవర్గం జనసేన శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ సలహాలు సూచనలు ఆదేశాలతో మంగళగిరి జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏ.ఐ.టి.కె.ఎస్.ఎస్ జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో మరియు నియోజకవర్గం కూటమి నాయకులు పర్యవేక్షణలో మంగళవారం పాలకొండ మున్సిపాలిటీ లో ఉన్న కొన్ని స్కూల్స్, కాలేజీలో ఉపాధ్యాయ, అధ్యాపక, ఆచార్య మిత్రులను కలిసి ఈ నెల 27వ తారీఖున జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బీజేపీ బలపరిచిన ఏ.పి. టి.ఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి అని జనసేనపార్టీ జిల్లా నాయకులు పిసిని చంద్రమోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, ఏపి ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మెట్ట వైకుంఠరావు, ఏపి గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మల నిబ్రం, ఏపి తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ టంకాల దుర్గారావు, తోటపల్లి రిజర్వాయర్ ఆయకట్టు కమిటీ ప్రెసిడెంట్ పొదిలాపు కృష్ణ మూర్తి నాయుడు, టీడీపీ పట్న అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, జనసేన మండల నాయకులు బెజ్జి ప్రసాద్, ఎంపిపి బొమ్మాలి భాను, వైస్ ఎంపిపి మజ్జి నవీన్, కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు, భామిని మండల నాయకులు రుంకు కిరణ్ కుమార్, కొండదాడి రాజేష్, డొంపాక సాయి, పెనుగొండ రాజశేఖర్, సతివాద వెంకటరమణ, గర్భాపు నరేంద్ర, సవర రాజేష్, మాదాసు సంతోష్,ప్రశాంత్,పాలకొండ ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మాజీ అధ్యక్షులు వెన్నపు శ్రీనివాస్, అంపిలి ఎంపిటిసి అనిల్, జనసేన పార్టీ నాయకులు మీసాల రవికుమార్, గుమ్మడి శాంతారావు పాల్గొన్నారు.



## బస్సులను పునరుద్ధరించాలని వినతి



శతఘ్ని న్యూస్: మంథని, మందమర్రి మార్కెట్ ఏరియాలోని గల బస్టాండులోనికి మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఏరియా వైపు వెళ్లే బస్సులు మరియు హైదరాబాదుకు వెళ్లే బస్సులను పునరుద్ధరించాలని చెప్పి మంగళవారం మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కి జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ & ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకులు మాయ రమేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మందమర్రి మార్కెట్ ఏరియాలో గల బస్టాండ్ లోనికి హైదరాబాద్ వెళ్లడానికి మంచిర్యాల డిపోకు సంబంధించిన రెండు సూపర్ లగ్జరీ బస్సులను నడిపేవారు అందులోనుండి 8033 బస్సును పూర్తిగా రద్దు చేయడం జరిగింది. బెల్లంపల్లి నుండి వచ్చే 8023 బస్సు మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చి వెళ్ళేది ఇప్పుడు 8023 బస్సు రావడం లేదు దానితో హైదరాబాద్ వెళ్లడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రాత్రి సమయంలో సరైన రవాణా సౌకర్యం లేక బస్టాండ్ కు వెళ్లి బస్సు ఉన్న సమయానికంటే మూడు నుంచి నాలుగు గంటలు మందమర్రి యాపల్ బస్టాండ్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. దానితో ప్రయాణికులు చాలా ఇబ్బందిపడుతున్నారు. కనుక వెంటనే ఈ యొక్క సమస్యపై స్పందించి వెంటనే మంచిర్యాల డిపో ఆర్టీసీ మేనేజర్ రద్దైన బస్సులు పునరుద్ధరించాలి మరియు మార్కెట్కు మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ వైపు వెళ్లేటువంటి బస్సులను మందమర్రి మార్కెట్ లోపలికి వచ్చే విధంగా చూడాలని చెప్పి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశాది సురేష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 26 ఫిబ్రవరి 2025

## ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తగా రెడ్డి అప్పల నాయుడు..!




శతఘ్ని న్యూస్: ఏలూరు, మార్చి 13,14,15 వ తేదీల్లో పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను పార్టీ అధిష్టానం సోమవారం నియమించింది. ఈ మేరకు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ & బోర్డు డైరెక్టర్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసెంబ్లీ ఇంచార్జీలు, పీవోసీలు, మండలాధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసే బాధ్యతలను రెడ్డి అప్పల నాయుడుకి అప్పగించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల మంత్రి, పీఏసీ చైర్మెన్ నాదేండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరి ప్రసాద్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తూ.చా. తప్పకుండా నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, ఈ సందర్భంగా పిఠాపురంలో జరుగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పడాల అరుణ

శతఘ్ని న్యూస్: గజపతినగరం, టీచర్ ఎం.ఎల్.సి. కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి బ్యాలెట్ నంబర్ 1 పై మీ అమూల్యమైన ఓటు ఓటు వేసి గెలిపించవలసినదిగా మాజీ మంత్రి వర్యులు, జనసేన పార్టీ పిఎసి సభ్యురాలు శ్రీమతి పడాల అరుణ తెలియ చేసారు. మంగళవారం దత్తిరాజేరు మండలంలో మరడం మరియు పెదమానాపురం మరియు గజపతినగరం మండలం, మరిపల్లి మరియు బొండపల్లి మండలం, బొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలు మరియు మోడల్ స్కూల్ సిబ్బందిని కలవటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, దత్తి రాజేరు మండలం అధ్యక్షులు చప్ప అప్పారావు, మెంటాడ మండలం నాయకులు గేదల చంద్రశేఖర్ సీనియర్ నాయకులు మండల లక్ష్మీనాయుడు రాపాక సాయి, ఇట్ల తిరుపతి, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు, దాసరి యశ్వంత్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల–జీలుగుమిల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాఠశాలకు విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఎన్నికల ప్రచారం మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 3 అనేది గుండెకాయలాంటిది, దానిని పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేని కోరారు, దానికి స్పందనగా ఎలక్షన్ అయిన వెంటనే జీవో నెంబర్ 3 పట్ల దృష్టి సారించి సీఎంకి తెలిపి పునరుద్ధరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైద్యాధికారిగా డాక్టర్ చెన్నాయ్ సేవలు భేష్

**పిజి చదువుపై వెళ్తున్న వైద్యాధికారికి సత్కార సభ**

**డాక్టర్ చెన్నాయ్ సేవలు ప్రసంసించిన పలువురు వక్తలు**

శతఘ్ని న్యూస్: గుర్ల, మానవతావాది డాక్టర్ చెన్నాయ్ గుర్ల పీ హెచ్ సీ ప్రజలకు విస్తృత వైద్య సేవలు అందించారని మండల పరిషత్ పరిపాలనాధికారి ఏ టి వరప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో మంగళవారం పీజీ పై వెళ్తున్న పీ హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ చెన్నాయ్ కి సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సేవ చేయడంతో పాటు ప్రజలు వ్యాధులు బారిన పడకుండా అవగాహన పరచడంలో ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హోమియోపతిక్ వైద్యాధికారి డాక్టర్ వెంకటమధు, వైద్యాధికారి శ్రీధర్ లు మాట్లాడుతూ వైద్యాధికారిగా నాలుగేళ్లుగా ఆయన ఆయన అందించిన సేవలు వర్ణనాతీతమన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరి పనిని వారు సక్రమంగా నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పీ హెచ్ సీ కి వచ్చిన రోగులతో ఓపిక, సహనంగా ఉంటూ తగిన వైద్యాన్ని సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, హోమియోపతీక్ వైద్యాధికారి వెంకట మధు బాబు, యూడీసీ వి.పద్మావతి, సూపర్ వైజర్లు సురేష్, గణపతి, సుజాత, హెల్త్ అసిస్టెంట్ ఉమా, రాజు, స్టాఫ్ నర్సులు శ్రీదేవి, ఎర్రమ్మ, బేబీ రాణి లతో పాటు ఎం ఎల్ పీ హెచ్ పీ లు, ఫార్మాసిస్ట్ ఎం.వెంకటలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 26 ఫిబ్రవరి 2025




## పాకలపాటి రఘువర్మను గెలిపించండి: నిమ్మక జయకృష్ణ



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ తరపున ప్రచారం చేసిన ఆయన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీ గొంతుకగా పనిచేసే వ్యక్తి అయిన రఘువర్మ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కోరారు అనంతరం కూటమి కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ప్రజాసమస్యలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష నాయకుడి హోదా కోసం మాట్లాడటం వైసీపీ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సబబు కాదు అని నిమ్మక జయకృష్ణ అన్నారు. అసెంబ్లీకి వచ్చిన జగన్ మెహన్ రెడ్డి 15 నిముషాలు కూడా అసెంబ్లీలో ఉండకపోవడం దారుణమని అన్నారు. వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీలో వ్యవహరించిన తీరుపై విమర్శలు గుప్పించారు. గవర్నర్ ప్రసంగం అవుతుండగా ప్రతిపక్ష హోదాకోసం వైసీపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పోడియం వద్దకు రావడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని, నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీలో చర్చించాలని వైసీపీ అధినేత జగన్ కు హితవు పలికారు.

# నర్సాపురంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సలహాదారులు, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్, మాజీ మంత్రివర్యులు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు బీజెపి ఇంచార్జ్ మేకల సతీష్ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని నరసాపురం పట్టణంలోని శివాలయం సెంటర్ గాంధీ విగ్రహం దగ్గర నుంచి మెయిన్ రోడ్డు స్టీమర్ రోడ్డు మరియు పలుచోట్ల ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, నిప్పులేటి తారక రామారావు, దొండపాటి స్వాములు, కొలచన పద్మ, శశి దేవి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ మరియు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.







SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025




## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మని గెలిపించుకోవాలి: బాబు పాలూరు



శతఘ్ని న్యూస్: ఏపిటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు మరియు ఎన్.డి.ఏ కూటమి బలపరుస్తున్న పాకలపాటి రఘువర్మకి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు ఆచార్యులకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు మీడియా సమావేశం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళలు బంటుపల్లి దివ్య, గైనేడి రమ్య, సంతోషి మరియు జనసేన పార్టీ నాయకులు రేవెళ్ల కిరణ్ కుమార్, జిల్లెల లక్ష్మణరావు, రాపాక గణేష్, దిబ్బ కళ్యాణ్, బేతన జగన్, చరణ్, అనంత్, సతీష్, సాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగదంబ తల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి లక్ష విరాళం



శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం శ్రీశ్రీశ్రీ జగదంబ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రూ 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళంగా ఇవ్వడం జరిగింది.

## గ్యాస్ డోర్ డెలివరీలో అదనపు చార్జీలు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు



శతఘ్ని న్యూస్: గ్యాస్ డోర్ డెలివరీలో అదనపు చార్జీలు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు. ఈ సందర్భంగా నిషాంతి మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఎల్పిజి గ్యాస్ విని యోగదారుల నుంచి అదనపు డోర్ డెలివరీ చార్జీలు వసూలుపై జిల్లా నుండి 70 శాతం మంది నుంచి ఫిర్యాదులు వచ్చాయి.. ఇకపై డెలివరీ చార్జీలను రశీదులో ముద్రించిన సొమ్మును మాత్రమే వసూలు చేయాలి. ఆదేశాలు పాటించని పక్షంలో సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్ మరియు పంపిణీదారులను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సుల రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## దీనదయాళ్ అంత్యోదయ యోజన కమిటీ మెంబర్ గా నాగ సుధా కొండ



శతఘ్ని న్యూస్: కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ప్రభుత్వం నుండి ఆసరా కల్పించాలనే ఉద్దేశంతో దేశంలో దీనదయాల్ అంతోద్యయ యోజన ద్వారా ఉపాది మరియు ఉద్యోగ కల్పనకై ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్ ని చైర్మెన్‌గా ఎంపిక చేసి స్థానిక అధికారులతో ఒక కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కమిటిలో భాగంగా ఆజాద్ పౌండేషన్ (ఎన్ జి ఓ) అధ్యక్షులు యల్లమిల్లి నాగ సుధా కొండల రావుని మెంబర్ గా అమలాపురం మరియు ముమ్మిడివరం మున్సిపాలిటీలలో ఎంపిక చెయ్యడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాది అవకాశాలు ప్రభుత్వ సబ్సిడీ లోన్ల ద్వారా వ్యాపార అవకాశాలు అందిచడమే ప్రధాన ఉద్దేశంతో పనిచేస్తుంది అని తెలిపారు. కమిటీ మెంబర్ గా నాగ సుధా కొండని ఎంపిక చెసిన సందర్భంగా ఆజాద్ పౌండేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## పిఠాపురం సి.హెచ్.సికి బెడ్ షీట్స్ అందజేత



శతఘ్ని న్యూస్: పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) సూపరింటెండెంట్ డాక్టర్ సుజాతను అడిగి తెలుసుకున్న డైరెక్టర్ బొజ్జా కుమార్ ఆసుపత్రికి కావలసిన అవసరాల్లో పేషెంట్లకు ప్రేరణ స్వచ్ఛంద సంస్థ టీమ్. (బొజ్జా ప్రభు) 50 బెడ్ షీట్లను అదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి డైరెక్టర్ బొజ్జా కుమార్, బొజ్జా లావరాజు, మణుగుల వెంకటేష్, పిట్ట చిన్న, గరగా బాబి, గరగా అయ్యప్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలించిన సర్పంచ్ కొండగొర్రి మంగ



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, మంగళవారం, మణిగ పంచాయతీ లివిరి జంక్షన్ ఏబి రోడ్డు నుండి ములగూడ గ్రామము వరకు రోడ్డు పనులు సర్పంచ్ కొండగొర్రి మంగ పరిశీలించి, రోడ్డు నాణ్యత గూర్చి అడిగి తెలుసుకుని, గ్రామినాభివృద్ధి శాఖ మాత్యులు డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాణ్, సి.ఎం చంద్రబాబు నాయుడు మరియు స్థానిక ఎమ్మెల్యే జయకృష్ణ ఆదేశాల మేరకు నాణ్యత విషయంలో రాజీపడకుండా మంచి రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ సాంబమూర్తి గారికి సర్పంచ్ మంగ గారు ఆదేశించడం జరిగింది. రోడ్డు పనులు నాణ్యత లేకుంటే పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి చిన్నబాబు, మణిగ పంచాయతీ జనసేన అధ్యక్షులు చంటి మరియు కాంట్రాక్టర్ సాంబమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 ఫిబ్రవరి 2025







## బొప్పూడి ప్రభను ప్రారంభించిన పెంటేల బాలాజీ

**ప్రజలకు, జనసైనికులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభ కోటప్పకొండ తరలి వెళ్ళటానికి బాలాజీ మంగళవారం కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజి ప్రజలకు, జనసైనికులకు, వారి కుటుంబ సభ్యులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ సహాయకులు అశోక్ ని పరామర్శించిన రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలం, టి.సుండుపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమాదిగపల్లి గ్రామనివాసి టి.సుండుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం సహాయకులు నథింగాళ్ల అశోక్ ఇటీవల మూడు నెలల క్రితం నుంచి పేరాలసిస్ అనారోగ్యంతో వీరుపాక్షపురం వైద్యుల వారి నాటు వైద్యం చికిత్సలందుకుంటూ వారి సలహాలతో స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాజంపేట నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మిత్రబృందంతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ ధైర్యమే సగభలమని వైద్యాధికారుల సలహాలు సూచనలు సమయభావాన్ని తూచా ఎప్పటికప్పుడు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, నాగేష్, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

